# పెద్దలకు మాత్రమే



## సెంటర్ సెన్సేషన్

## 'రాయంచ' పాలి

పాలి!

ఎక్కువగా పల్లెటూళ్లలో వరిపైరు వేసిన కాలంలో... పంటపై ఏ విధమైన చెడు జరగకుండా జంతువుల్ని... కోళ్ళే... గ్రామ దేవతలకు వాళ్ళ వాళ్ళ తాహతులనుబట్టి బలిఇస్తారు. దాన్నే పాలి అంటారు.

అలాంటి పాలి రేపే...

ఊరికి ఉత్తరాన చింతల తోపు దగ్గరున్న యాభై ఎకరాల దొరగారి పంట పొలంలో పాలి రేపే!

ఆ సంగతి వాడు సాయంత్రమే గొడ్ల పాకలో పశువుల్ని కడుతూండగా, దొరగారు పాలేర్లతో చెప్తుతుండగా విన్నాడు.

పాలి తాలూకు కార్యక్రమాలు ఎవరెవరికో పురమాయించేస్తున్నారు 'దొర'గారు హడావిడిగా. వాళ్ళంతా తిరిగి మాటలేకుండా గంగిరెద్దులా బుర్ర ఊపుకుంటూ విని వెళ్ళిపోతున్నారు.

ఆ ఊరికి దొరగారే మకుటంలేని మహారాజు. దొరకు ఎదురునిలిచి మాటాడే మొగవాడు ఎవడూ లేడు ఆ ఊళ్లో. ఆయన మాటే వేదం. ఆయన చెప్పింది శాస్త్రం. ఎవడైనా ఎదురు మాట్లాడేడో వాడికి భూమ్మీద నూకలు చెల్లిపోయి వాడి శవం.... ఏ ఊరవతల చెరువులోనో, ఏ పొలం గట్టువారనో దొరుకుతుంది.

'దొర'గారి పాలి హడావుడి చూసిన దగ్గర్నుండి వాడి మనసులో ఓ ఆలోచన రూపు దిద్దుకుని క్రమేణా అది స్థిరపడింది.

వాడు దొరగారి పశువుల కాపరి. దొరగారింట్లోనే తింటూ... రోజంతా పశువుల్ని మేపుకుంటూ... ఇంకా మిగిలిన ఖాళీ సమయాల్లో ఇంటి చాకిరి చేసుకుంటూ గడిపేస్తాడు. 'వాడి వయసు పన్నెండేళ్ళు. వాడి పేరేంటో వాడికే తెలియదు. దొరగారైతే 'ఒరే ఎదవ నా కొడకా' అనో, 'ఒరే గాడిదకొడకా అనో...' తిడుతూపిలవడమే. ఒకోసారి మరీ కోపంలో ఉన్నపుడైతే 'ఒరే ఎదవలం...' అంటూ తిడుతూ పిలవబోతారు. కాని ఆ సమయంలో సూటిగా చూసే వాడి కళ్ళల్లోని తీక్షణతకి జంకి మిగతాది మింగేస్తారు కాని వాడికి జంకినట్టుగా కనబడరు.

'వాడి'కి బాగా గుర్తు... వాడి తల్లి ఎప్పుడూ 'చిన్నా' అనో 'బాబూ' అనో ముద్దుగా పిలిచి గుండెలకు హత్తుకునేది నాలుగేళ్ళ క్రితం చనిపోయేవరకు. అమ్మకు తనంటే ఎంత ప్రేమ. తను ఉన్నంత వరకు చక్కగా స్నానం చేయించి, తల దువ్వి స్కూలు దగ్గరకు దింపెట్టి వచ్చి తరువాత కూలిపనికి వెళ్ళేది. ఆ కూలిపని కూడా దొరగారింట్లోనో... పొలంలోనో...

అమ్మ గుర్తుకురాగానే 'వాడి'కి నాలుగేళ్ళ నాటి సంఘటన గుర్తుకు వచ్చింది. అంతే. వాడి ఒళ్ళంతా వేడెక్కిపోయింది... ఒంట్లోని నెత్తురంతా సలసలా మరిగిపోసాగింది.

ఆ సంఘటన—

నాలుగేళ్ళ క్రిందటి మాట —

అప్పుడు వాడికి ఎనిమిదేళ్ళు. రోజూ వాడు ఊరి చివరనున్న స్కూలు నుంచి పలకతో ఇల్లు చేరిన గంటకో మరో అర గంటకో ఇల్లు చేరేది అమ్మ. అప్పటికీ రాకపోతే దొరగారి ఇంటికి వెళితే అక్కడ ఏదో పనిచేస్తూ కనిపించేది. వీడు వెళ్ళిన కాస్సేపటికి పని ముగించుకుని ఇద్దరూ తిరిగి వచ్చేసేవారు.

కాని ఆ రోజు సాయంత్రం.

చీకటి పడవస్తున్నా అమ్మ ఇంటికి రాకపోవడంతో 'దొర'గారింటికి వెళ్ళాడు వాడు. కాని అక్కడా లేదు. ఎక్కడికి వెళ్ళిందబ్బా..?

ఒక వేళ పొలంలో పనికిగాని వెళ్ళిందేమో ఈ వేళ?

దొరగారి పొలం ఊరికి ఉత్తరంగా చింతల తోపు అవతల. అక్కడో గెస్టు హౌస్ లాంటిది కట్టించుకున్నారు దొరగారు. బుద్ధి పుట్టినప్పుడల్లా అక్కడ ముక్క ముక్క చక్కలతో మజా జరుపుకుంటుంటారు. దొర కళ్ళబడ్డ ఆడది మానంతో మిగలదు.

ఆ గెస్టు హౌస్ వేపు నడక సాగించాడు వాడు.

గెస్టు హౌస్ మరి కాస్త దూరం ఉందనగా పరికించి చూసాడు వాడు. ఎవరూ ఉన్నట్టు కనపడలేదు. శీతాకాలం సాయంత్రమేమో బాగా చీకటి పడిపోయింది. వెనుదిరిగి ఊరి వేపు అడుగు వేద్దామను కుంటుండగా అప్పుడు అకస్మాత్తుగా వినపడిందా కేక...

"కాపాడండి... కాపాడండి" అంటూ ఓ స్త్రీ ఆర్తనాదం.

మొదట తక్కున ఆగిపోయిన 'వాడు' తరువాత ఎక్కుపెట్టి విడిచిన బాణంలా గెస్టు హౌస వేపు దూసుకుపోయాడు.

వెనుకవేపుగా తెరచి ఉన్న కిటికీలోంచి కొద్దిగా తలపెట్టి లోపలికి చూసాడు.

అక్కడి దృశ్యం ఆ పసి మనసును కుదిపివేసింది.

"అమ్మా" అని వాడు వేసిన కేకను వాడి వివేకం వాడికి తెలియకుండా గొంతులోనే నొక్కేసింది.

లోపల అర్ధనగ్నంగా అమ్మ.

సగం చీర దొరగారి చేతిలోఉంది.

మట్టిపాలు కానున్న మానాన్ని కాపాడుకోవడానికి పెనుగులాడుతోంది.

పైటలేని జాకెట్టులోంచి తన్నుకు వస్తున్న వయసు పొంగుల్ని చేతుల్తో కప్పుకోడానికి వ్యర్థం ప్రయత్నం చేస్తోందామె.

"నీ కాళ్ళు పట్టుకుంటాను దొరా... నేనలాంటి దాన్నికాదు. నన్నిడ్చిపెట్టు" కన్నీళ్ళతో వేడుకొంటోందామె.

వికటాట్టహాసం చేసాడు దొర.

"నాకు తెల్సే.. నువ్వలాంటి దానివి కావని. అందుకే నువ్వరిచి గీపెట్టినా నీ గోడు ఇనిపించని ఈ చోటుకు తీసుకువచ్చింది. ఎర్రిదానా మర్యాదగా లొంగిపో"

"దొరా.. నన్నన్యాయం చెయ్యకు.. నన్నిడ్చిపెట్టు" కంటినుండి జలజల రాలుతున్న కన్నీటితోపాటు దొరకాళ్ళపై పడింది.

"హ...హ.. హ.. నీ కన్నాయం కాదు. నాయవే సేస్తానే. నాకు లొంగిపో... నీకు ఇంద్రలోకం సూపిత్తాను" కాళ్ళమీద పడ్డ ఆమె మానాన్ని కాపాడుతున్న మిగిలిన చీర దొరగారి చేతిలోకి వచ్చేసింది.

ఆమె ఉదయం వికసించి సాయంత్రానికి ముడుచుకుపోయే పువ్వులా ముకుళించుకుపోయింది.



ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
కథ రెండవ పేజీ
చదువుతున్నారు

దొర ఆమెను అమాంతం లేవనెత్తి మంచంపైకి విసిరాడు.

ఆ తరువాత లేగదూడపై పడ్డ ఆంబోతులా ఆమెపై పడ్డాడు. ఆమె అరుస్తోంది. పెనుగులాడుతోంది.

"నువ్వు గింజుకున్నా లాభం లేదే. నీ మీద మనసుపడే నీ మొగుడ్ని నాకు అడ్డులేకుండా తప్పించేసాను. నీ యవ్వనం ఈయాల తెల్లార్లు కొల్లగొట్టి అనుభవిస్తాను"

తనవద్ద ఎంతో నమ్మకంగా ఉండే భర్తను దొరే చంపించేడు అన్న నిజం ఆమె జీర్ణం చేసుకునే లోపలే ఆమెను ఆక్రమించేసు కున్నాడు దొర.

గుండెల్లోకి మొండి కత్తి దిగినట్టుగా బాధ.

కిటికీ దగ్గర నుండి వాడు తప్పుకున్నాడు. ఏం చెయ్యాలో...ఏం చేస్తే అమ్మను రక్షించగలడో ఆ పసివాడికి తెలియలేదు. వాడికేం తెలుసు అప్పటికే అమ్మ బ్రతుకు నాశనం అయిందని.

వాడికి అర్థమైందొక్కటే నాన్నను దొరే చంపించాడని.. ఇప్పుడు అమ్మకు ఇష్టంలేని పనేదో చేస్తున్నాడని.

కాని...

లోపల ఆబగా 'ఓ ఆడదాని యవ్వనాన్ని జుర్రుకుంటున్న దొరకు తెలీదు కిటికీలోంచి ఆమె కొడుకు చూసాడని..

వాడు ఎంతో ఘోరంగా తనపై పగ తీర్చుకుంటాడనిన్నీ...

ఆ మరునాడు—

ఆమె శవం ఊరవతల చెరువులో తేలింది.

ఊరందరికీ తెలుసు ఎందుకా శవం చెరువులో తేలిందో!

కాని ఎవరికివారే ఏమీ తెలియనట్టు ఊరుకున్నారు. అంతకన్నా ఏం చెయ్యలేరు కూడా.

దొరగారే దగ్గరుండి దహన కార్యక్రమాలు చెయ్యించారు.

'వాడు' మాత్రం ఏడవలేదు. అలా తల్లి శవాన్ని చూస్తూ... తర్వాత కాలుతున్న చితిని చూస్తూ ఉండిపోయాడు.

అసలక్కడి నుండీ వాడు మాట్లాడం మానేసాడు.

ఊరంతా తల్లి పోయిన సంఘటనకు వాడి మాట పడిపోయిందనుకున్నారు. వాడ్ని దొరగారే తన దగ్గర పశువులు మేపడానికి ఉంచుకున్నారు. గతపు జ్ఞాపకాలలోంచి బయటపడ్డ వాడు — "ఏరా నిద్దరోతున్నావా? కలలు గంటున్నావా? ఎదవా, అవతల అమ్మగోరుపిలుత్తుంటే" అని మరో పాలేరు కసరడంతో లోపలికి నడిచాడు.

* * *

తెల్లవారింది.

ఆ రోజు జరగబోయే వింతని... సాహసకృత్యాన్ని చూడడానికి కుతూహల పడుతున్న వాడిలా స్ప్రుదున పైకి వచ్చేస్తున్నాడు సూర్యుడు. దొరగారు ఒకటే హడావుడి పడిపోతున్నారు.

ఒక వేపు పొలివేసే గ్రౌరెపోతును సిద్దం చేస్తున్నారు. పాలేళ్లు పని జనం ఒకటే హైరానా పడిపోతున్నారు. దానికి కారణం... ఈ ఏడు దొరగారే స్వయంగా పొలి వేస్తారు. పంట విపరీతంగా.. ఏపుగా ఎదిగింది.

ఆ ఆనందంలో దొరగారే స్వయంగా పొలి వెయ్యదలుచుకున్నాడు. 'వాడు' మాత్రం ఓ మూల నుండి... నిశ్చలంగా చూస్తున్నాడు. అంతలో వాడ్ని మరో పాలేరు కేకేసి ఒరే దొరగారు ఏప వెట్టెక్కి కొమ్ములు తీసి పట్టుకోమన్నార్రా" అని చెప్పేసి మరో పనిలోకి పరుగెత్తాడు.

'వాడు' ఏప వెట్టెక్కి రెండు [...] నిండుగా కొమ్ములు తీసి పట్టుకు[...]

ముహూర్తం దగ్గర పడింది—

"ఓ మహా యజ్ఞానికి ము[...] దగ్గర పడింది" అనుకున్నాడు వా[...]

దొరగారు బయలుదేరారు.

వెనుక ఊరు ఊరంతా [...] దొరగారు స్వయంగా పొలి [...] మాటలా.


ముందు పాలేరుగాళ్ళు

తరువాత పొలిగా[...] ప్రక్కనే వేట కత్తిలో కసా[...]

ఆ పక్కనే రెండు చేతుల [...] కొమ్ములతో వాడు.

ఆ వెనుక దొరగారి అమ్మ[...]

వెనుక — ప్రవాహంలా జనం.



'వాడు' తళతళ లాడుతున్న కసాయివాడి చేతిలోని కత్తివేపు చూసాడు. పెదవులపై కనీ కనిపించని చిరునవ్వు విరిసింది.

చెరువుగట్టు దాటారు.

చింతలతోపు దాటి యాభై ఎకరాల పొలం మొగదలకు వచ్చారు. పొలం మొగదలలోనే ఊరి అమ్మవారి గుడి కూడా!

దొరగారు... అమ్మగారుపొలం గట్టు ఎక్కారు.

ఎదురుగా గుడిలోంచి అమ్మవారు తొంగి చూస్తున్నారు. దొరగారు.. అమ్మగారు కలిసి గొర్రెపోతుకు మళ్ళీ పసుపు కుంకం రాసారు.

పొలంగట్టు మీద పసుపు పూసి... కుంకం పెట్టారు.

పూజ చేసి... కొబ్బరి కాయ కొట్టారు.

ఇద్దరు పొలం గట్టుకు దండం పెట్టుకుంటున్నారు. తరువాత దొరగారు లేచి గొర్రెపోతును ఒకే వేటుకు పొలం గట్టుపై నరకాలి.

జనం అప్పుడే "పొలి పొలి... పొలో" అని కేకలు వేయడం ప్రారంభించారు.

సరిగ్గా అప్పుడు జరిగింది.

ఎవ్వరూ కలనైనా ఊహించనిది.., కనీసం అడ్డుకోడానికైనా సమయం లేనిది.

మెరుపుకన్నా వేగంగా... కనురెప్పమూసి తెరిచేలోగా..

చూస్తున్న జనం... అరుస్తున్న జనం జరుగుతున్న దేమిటో జీర్ణించుకోలేనంత వేగంగా జరిగిపోయిందది.

పూజ చేసి వంగి గట్టుమీద దండం పెడుతున్న దొరగారిని... చేతిలోని వేపకొమ్మలు పారేసి...

మెరుపు వేగంతో కసాయివాడి చేతిలోని వేటకత్తి లాక్కుని. 'వాడు' ఒకే ఒక వేటు వేసాడు దొరగారి మెడమీద.

అంతే..

మరుక్షణం..

దొర — తల మొండెం వేరయిపోయాయి.

రక్తం ఫౌంటెన్‌లా వాడ్ని తడి పేసింది.

'వాడు' ఒక చేతిలో కత్తి— మరో చేతిలో వేపకొమ్మలు కిందపారేసినవి తిరిగి పట్టుకుని —

"ఆహాహా... పోలేరమ్మ్రనా నేను... బలి... నరబలి... దాహం. .. దాహం..." అంటూ ఊగిపోతూ... ప్రేలిపోతూ... చిందులేస్తూ జనం భయభ్రాంతులయేలా కేకలేస్తున్నాడు 'వాడు'.

"అమ్మా.. తల్లీ... శాంతించు... మమ్మల్ని కాపాడు... తప్పుల్ని మన్నించు" అందరూ వాడి చుట్టూ చేరి దండాలు పెడుతున్నారు. సాష్టాంగ పడుతున్నారు. అక్కడ పొలికని తీసుకువచ్చిన గొర్రెపోతును వాడి ఎదురుగా నరికేసారు.

నిజానికి దొరగారు పోయినందుకు ఎవరూ పట్టించుకోలేదు. అందరి మనసుల్లోనూ ఆనందంగానే ఉన్నా.. పైకి మాత్రం అమ్మవారి అనుగ్రహం అలా వుంది అనుకున్నారు.

పోలేరమ్మ వెళ్ళిపోయింది. 'వాడు' తెలివి తప్పిపడిపోయాడు. (అలా నటించాడు) ఎవరో ముఖాన నీళ్ళు చల్లారు.

దొరగారిని అమ్మవారు బలి కోరింది.

దొరగారికి జై... పోలేరమ్మకీ జై

'వాడు' తృప్తిగా చూసాడు. పడి వున్న దొరగారి మొండెం వంక... తల వంక...

'వాడి' కళ్ళ ముందు అమ్మ మెదిలింది. నిస్సహాయంగా... ఆక్రందన చేస్తున్న అమ్మ.

పోలేరమ్మ విగ్రహం వపు చూసాడు... ఆ విగ్రహంలో అమ్మ కనబడింది. తల దించుకున్నాడు.


"అమ్మా! కక్ష తీర్చుకున్నా... నిన్ను నిస్సహాయురాల్ని చేసి నీ మాన ప్రాణాలను దోచుకున్న వాడ్ని తెగ నరికి నీ ఆత్మకు రక్తతర్పణం చేసాను. నీ ఋణం తీర్చుకున్నానమ్మా" మనసులో అనుకున్నాడు.

"తల్లీ పోలేరమ్మా... నిన్ను అడ్డం పెట్టుకుని... నువ్వు పూనేవని నాటకమాడి ఓ దుష్టుడ్ని... నరరూప రాక్షసుడ్ని తెగ నరికాను. నన్ను క్షమించు" అని దండం పెట్టుకున్నాడు.

ఆ తర్వాత రెండు రోజులకు వాడు ఆ ఊరు వదిలి వెళ్ళిపోయాడు.

## వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ *

---




క్యాంప్ కెళ్తున్న భర్తకు సూచనలిస్తోంది భార్య.

"ఏమండీ. అక్కడ ఆడవాళ్ళె వరితోనూ తిరగొద్దు. మగవాళ్ళతోనే తిరగండి. తెలిసిందా?"

"అలాగే. మరి నీ విషయమో?"

"ఊ మీరు మరీను. మీకొకటి చెప్పి నేనొకటి చేస్తానటండీ? నేనూ మగాళ్ళతోనే తిరుగుతాలెండి—" పొరబాట్లో అలవాటుగా చెప్పింది.

—ఎస్. శ్రీనివాసమూర్తి
(నెల్లూరు)